వీసీలో మంత్రికి వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

సన్నబియ్యం వేగవంతం చేయాలి

- పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 4 : చౌకధర దుకాణాలకు సన్నబియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి కలెక్టర్ విజయేందిరబోయి, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఎం రవినాయక్, జిల్లా అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేసే కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా చూడాలన్నారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ పేదల ఇంటికి సన్నబియ్యం సరఫరా అతి గొప్ప విజయమన్నారు. నూతన రేషన్‌కార్డుల దరఖాస్తుల స్క్రూట్నీని వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. బియ్యం పంపిణీపై పకడ్బందీ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

రేషన్‌కార్డుదారులు సన్నబియ్యం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిరబోయి కోరారు. శుక్రవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ధర్మాపూర్ చౌకధర దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్డుదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రజాపంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సూచించారు. నిర్దేశిత సమయానుకూలంగా దుకాణాలు తెరవాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ తాసీల్దారు సుందర్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడొద్దు

దేవరకద్ర, ఏప్రిల్ 4 : రేషన్ డీలర్లు అవకతవకలకు పాల్పడకుండా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కలెక్టర్ విజయేందర బోయి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని 3వ రేషన్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం పంపిణీలో భాగంగా బండలపై సంచులు వేయకుండా తొక్కుతూ తూకం చేయడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఐ ప్రతిరోజూ షాపు తనిఖీ చేయాలని సూచించారు.

కలెక్టర్ వెంట తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఆర్ఐ శరత్‌నాయక్ తదితరులు ఉన్నారు.

కంటి లోపం చిన్నారులను గుర్తించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కృష్ణ

- 7నుంచి అంగన్‌వాడీల్లో కంటి పరీక్షలు
- డీఎంహెచ్‌వో కృష్ణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4 : ఈనెల 7నుంచి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో డీఎంహోచ్‌వో, సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్‌సింగ్ ఆర్‌బీఎస్‌కే, డీఈఐసీ సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 2024లో 46,415 మందికి బాలురకు కంటి పరీక్షలు నిర్వహించగా, 2,356 మందికి కంటి లోపం ఉన్నట్లు గుర్తించి అద్దాలు ప్రభుత్వం అందించినట్లు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో ఉన్న 1,163 అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈనెల 7వ తేదీన అంగన్‌వాడీ కేంద్రాల్లో 51,772మంది చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో వ్యాక్సిన్ అధికారి పద్మజ, జిల్లా సంక్షేమాధికారి జరీనాభాను, ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి ప్రవీణ్‌కుమార్, కో ఆర్డినేటర్ సుభాష్‌చంద్ర, డీఈఐసీ మేనేజర్ దేవిదాస్ నాయక్, వైద్యులు పాల్గొన్నారు.

'మై కెరీయర్ మై ఫ్యూచర్' అంశంపై అవగాహన

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 4: మండలంలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు మై కెరీయర్ మై ఫ్యూచర్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ విద్యాశాఖ, టీషాట్ లైవ్ పొగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేశ్, సీఈవో జయప్రద, ఎస్సీ ఈఆర్‌టీ ఈడీ మధుసూదన్‌రెడ్డి, లవకుమార్ విద్యార్థులు ఏయే కోర్సుల్లో చేరవచ్చు, దాని వల్ల ఉపయోగాలు ఏమిటి తదితర విషయాలపై అవగాహన కల్పించారు.

బహిరంగ ప్రకటన

తేది:04-04-2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు నా క్లయింటు తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము మరియు జడ్చర్ల గ్రామ శివారులోని **బ్లాక్ నెం.5, షెడ్ నెం.18/ఎ, విస్తీర్ణము 150 చదరపు గజములు కలిగిన షెడ్డుపై నిర్మించిన ఇంటి నెం.18-317/4,** గల దానిని గృహ యజమాని అయిన శ్రీ రాజేందర్ గౌడ్ తండ్రి సర్వయ్యగౌడ్, వృత్తి వ్యాపారము, నివాసము జడ్చర్ల గ్రామము మరియు మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గారి దగ్గర నా క్లయింటు కొనుటకు నిర్ణయించుకొని గృహ యజమానికి బయానా చెల్లించి గృహ విక్రయ అగ్రిమెంటు పొందియుండిరి. కావున పై కనబరచిన గృహము విషయములో ఎవరికైనను ఎటువంటి అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల వాటికి సంబంధించిన పత్రాలతో యుక్తముగా ఈ ప్రకటన వెలుబడిన నాటి నుండి (7) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలియజేయవలెను. నిర్ణయించిన కాలవ్యవధి తర్వాత వచ్చే ఆక్షేపణలను పరిగణనలోనికి తీసుకొనబడవు. అందుకు వారే బాధ్యత వహించవలసి యుండును. ఆక్షేపణలు కాలవ్యవధిలో రాని యెడల ఇట్టి గృహమునై ఎటువంటి ఆక్షేపణలు లేనట్లుగా భావించి కాలవ్యవధి అయిన వెంటనే నా క్లయింటు పై చూయించిన గృహమును తన పేర రిజిస్ట్రేషన్ చేసుకొనగలడు.

హద్దులు:- తూర్పు: 30 ఫీట్ల వెడల్పు రోడు, **పడమర:** ప్లాటు నెం. 27/ఎ, **ఉత్తరం :** ప్లాటు నెం. 19/ఎ, **దక్షిణము :** ప్లాటు నెం. 17/ఎ.

GOPAL JHAWAR, Advocate
30-141, Venkateshwara Colony, Jadcherla-509301, Mahabubnagar Dist.
Cell : 9291211196

IN THE COURT OF 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT NAGARKURNOOL
OS NO.68 OF 2001

Between:
Chandrakala and others ...Plaintiffs
AND
A. Basamma and others ... Defendants

NOTICE

1. A. Sangapa S/o Late A. Kondaiah, age 49 (D2)
2. A. Srinivasulu S/o Late A. Kondaiah, age 35 (D4)
3. Bramarambha D/o Late A. Kondaiah, age 46 (D5) all R/o H.No.4-4-36/D, Brahminwadi, Mahabubnagar.
4. A. Priyam Vadha W/o Late A. Shankaraiah, age 65 (D7), H.No. 171/141, Aloor Road, old Bus stand, Badepally, Jedcherla, Mahabubnagar Dist.
5. A. Jagadeshwer S/o Late A. Kondiah, age 38 years (D12), H.No.1-4-33/1, Near Kavitha Reddy Hospital, Newtown, Mahabubnagar.

Whereas the Plaintiffs has instituted as suit against you for Partition of suit lands, you are hereby summoned to appear in this court in Person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall he accompanied by some person able to answer all such questions on the day 21st of April, 2025 at 10-30 AM O' clocks. In the Forenoon to answer the claim, and further you are by directed to file your written statement of your defense, within 30 days of notice of the case. Failing which the case will be decided in your absence as expartie.

// By order of the court //

K.ANAND RAO, B.Com., LL.B.,
Advocates, H.No. 1-2-123/3/C, Station Road
Mahabubnagar. Cell: 9441016518

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌పోర్టు పోయినది

నేను ATHIYA BEGUM D/o NIZAMUDDIN, వయస్సు 33, నివాసం: H.No: 27-19, నిమ్మబావి గడ్డ, బాదేపల్లి గ్రా., జడ్చర్ల మం॥, మహబూబ్‌నగర్ జిల్లా, నా యొక్క Passport No: W4074607, తేది: 14-03-2025 రోజున మా ఇంటి నుండి కావేరమ్మ పేటకు బైక్‌పై వెళ్ళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది ఎంతకు వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది సెల్ నెంబర్ కి సంప్రదించండి
7995688313

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అర్జెంటుగా కావలెను

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.

NT-329238

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

- పని ప్రదేశంలో అధికారులు సౌకర్యాలు కల్పించాలి
- వడదెబ్బ బారిన పడకుండా చూసుకోవాలి
- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ఉపాధి హామీ పనుల పరిశీలన

అప్పక్‌పల్లిలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 4: ఉపాధి హామీలో పనిచేసే చోట కూలీలకు అన్ని వసతులు కల్పించాలని, ఎండలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట మండలంలోని అప్పక్‌పల్లిలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. గ్రామంలోని ఓ రైతు పొలంలో కూలీలు చేస్తున్న పనులను చూసి ఎన్ని రోజుల నుంచి పనులు చేస్తున్నారు, రోజుకు ఎంత కూలి పడుతుందని కూలీలను అడిగి తెలుసుకొన్నారు. రోజు ఎన్ని గంటలకు పనికి వస్తున్నారు, ఎన్ని సార్లు హాజరు తీసుకొంటున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహారెడ్డిని అడిగి తెలుసుకొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

ధన్వాడ, ఏప్రిల్ 4: ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధికారులను సూచించారు. శుక్రవాం మండలంలోని మందిపల్లిలో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. అలాగే మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నమూన భవన పనులు నత్తనడకన నడుస్తుండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెలలోపు ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఆధికారులు కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ సింధుజా, ఎంపీడీవో సాయి ప్రకాశ్, ఏపీవో జీతేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 4: వరి కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. శుక్రవారం సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తుందని, కేంద్రాలలో దొడ్డురకం, సన్నరకం వడ్లను కొనేందుకు వేర్వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన ఫ్లెక్సీలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ సైదులు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ఆస్ట్రేలియా నుంచి ఆన్‌లైన్‌లో మాట్లాడుతున్న సరోజ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 4 : జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్న లక్ష్యం సాధించాలని ఆస్ట్రేలియా మెలబోర్న్‌లోని బియాండ్ యువర్ మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గులపల్లి సరోజ అన్నారు. శుక్రవారం ఆమె ఆన్‌లైన్‌లో పాలమూరు యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగం విద్యార్థులకు రిచర్డ్‌బాక్ రచించిన నవలలో జోనాథన్ లివింగ్‌స్టన్ సీగల్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒత్తిళ్లు, సామాజిక నిబంధనలతో సంబంధం లేకుండా అభిరుచికి అనుగుణంగా లక్ష్యం సాధించాలన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. మనం నేర్చుకున్న జ్ఞానాన్ని పది మందికి పంచితే జ్ఞానం రెట్టింపు అవుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌వోడీ శేకుంటి రవికుమార్, అధ్యాపకుడు సిద్ధరామగౌడ్ ఉన్నారు.

జర్నలిస్టుల పాత్ర కీలకం

నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

భూత్పూర్, ఏప్రిల్ 4 : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం టీయూడబ్ల్యూజే-143 మండల నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. మండలాధ్యక్షుడిగా ఆర్.యాదగిరి, ఉపాధ్యక్షుడిగా విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జహంగీర్, కోశాధికారి కృష్ణమాచారి, సంయుక్త కార్యదర్శి కృష్ణమోహన్‌ను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, మనమోని సత్యనారాయణ, బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మహ్మద్ సాధిక్, నాయకులు మురళీధర్‌గౌడ్, సత్యనారాయణ, రాములు, సురేశ్‌గౌడ్, తిరుతపయ్యగౌడ్, యాసీన్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

కందూరులో ఎన్ఎస్ఎస్ శిబిరం

మూసాపేట, ఏప్రిల్ 4 : అడ్డాకుల మండలంలోని కందూరులో ఎంవీఎస్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్-6 యూనిట్ విద్యార్థులు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ దేవి తెలిపారు. పరిశుభ్రతపై, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో చెత్తా చెదారం తీసి శుభ్రం చేశారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మదుసూదన్‌రెడ్డి

గోప్లాపూర్‌లో బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

భూత్పూర్, ఏప్రిల్ 4 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని దేవరకద్ర ఎమ్మెల్యే మధసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని గోప్లాపూర్‌లో ఎమ్మెల్యే సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి సర్కారు అండగా నిలుస్తున్నదన్నారు. అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్‌నజీబ్, జీహెచ్ఎం ఆనందమ్మ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

మహ్మదాబాద్, ఏప్రిల్ 4 : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ తిరుపతయ్య సూచించారు. మండలంలోని చౌదర్‌పల్లిలో శుక్రవారం సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, డీలర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఏప్రిల్ 4: జడ్చర్ల మండలంలోని కిష్టారం, నసరుల్లాబాద్ గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, చెన్నయ్య, భీమయాదవ్, శ్రీశైలం, శేఖర్, బాలస్వామి, ప్రవీణ్‌చందర్, ఆసద్, సత్యం, రవి తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులు దేవుళ్లతో సమానం

తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

ఊట్కూర్, ఏప్రిల్ 4 : తల్లిదండ్రులు దేవుళ్లతో సమానమని హెచ్ఎం శివరాజ్ అన్నారు. మండలంలోని మొగ్దూంపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తల్లిదండ్రులను మించిన దైవం లేదని, నవమాసాలు మోసి పెంచిన తల్లిదండ్రులను పెరిగి పెద్దాయ్యాక అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యమ్మ, ఉపాధ్యాయులు మహేశ్, నర్మద, శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల అరెస్ట్

బాలానగర్, ఏప్రిల్ 4 : మండలంలోని బీజేవైఎం నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ బీజేవైఎం నాయకులు కుమార్‌నాయక్, భరత్, బీజేపీ మండల కార్యదర్శి శ్రీనునాయక్ తదితరులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసేందుకు యత్నించగా, పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఆర్యానాయక్, రమేశ్‌నాయక్ ఉన్నారు.

వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ ర్యాలీ

ఊట్కూర్, మార్చి 4 : ముస్లిం, మైనార్టీలను అణచేందుకు కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టిందని పలువురు ముస్లిం సంఘాల నాయకులు, మత పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించి తాసీల్దార్ చింత రవికి వినతిపత్రం అందజేశారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

నారాయణపేట, ఏప్రిల్ 4: శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఈ నెల 6న పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జిల్లా కార్యదర్శి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు మురళి భట్టడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గొడుగుగేరి హనుమాన్ ఆలయంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక శ్రావణ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, జిల్లా గోరక్ష ప్రముఖ్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

పీఎస్ హెచ్ఎంల కమిటీ ఎన్నిక

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 4: పేట జిల్లా ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంల నూతన కమిటీని శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్‌గౌడ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చందుజామన్, అధ్యక్షుడిగా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిచ్చయ్యగౌడ్, కోశాధికారిగా వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కుర్మయ్య, మహిళ అధ్యక్షురాలిగా భీమేశ్వరి ఎన్నికయ్యారు. వీరిని వివిధ పాఠశాలల హెచ్ఎంలు అభినందించారు.

టాస్ కోఆర్డినేటర్‌ను తొలగించాలి

- నిబంధనలకు విరుద్ధంగా నియామకం
- ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నాయకుల నిరసన

జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ ఎదుట ఆందోళన చేస్తున్న జీటీఏ నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 4 : టాస్ (తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ) మహబూబ్‌నగర్ జిల్లా కోఆర్డినేటర్ పోస్టులో అక్రమంగా నియమితులైన (మూసాపేట జెడ్పీహెచ్ఎస్ ఎస్ఏ ఇంగ్లిష్) ఉపాధ్యాయుడు ఎం.శివయ్యను తొలగించాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జీటీఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రమేశ్, జంబు కిశోర్, గౌరవాధ్యక్షుడు రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జీవో 1214 తేదీ 12-08-1997 ప్రకారం టాస్ కోఆర్డినేటర్ పోస్టును ప్రభుత్వ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌ను నియమించాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నా, కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడి అనర్హులకు పట్టం కడుతున్నారని ఆరోపించారు. మూసాపేట జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఏ ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తున్న శివయ్య నియామకం జీవోకు విరుద్ధమన్నారు. టాస్ కోఆర్డినేటర్ పోస్టును ప్రభుత్వ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌ను నియమించాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయన్నారు. కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడి అనర్హులకు పట్టం కడుతున్నారని ఆరోపించారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట గేటు ధర్నా నిర్వహించామని, ప్రజావాణిలో కూడా వినతిపత్రాలు అందించామన్నారు. జీవోలు, ప్రొసీడింగ్‌లు స్పష్టంగా పేర్కొంటూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతున్నప్పటికీ అక్రమంగా నియమించబడ్డ శివయ్యను తొలగించేందుకు అధికారులు ఆలస్యం చేస్తుండటానికి ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి అనేక పర్యాయాలు తీసుకొచ్చినా పలుకుబడి కలిగిన వ్యక్తుల ఒత్తిళ్లతో చర్యలకు వెనుకంజ వేస్తున్నారన్నారు. అక్రమంగా నియమితులైన టాస్ కోఆర్డినేటర్ నియామక ఉత్తర్వులను రద్దు చేసి ఆ స్థానాన్ని ప్రభుత్వ మేనేజ్‌మెంట్‌లోని స్కూల్ అసిస్టెంట్‌ను న్యాయబద్ధంగా నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రత్యక్ష కార్యచరణ చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్రటరీ నాగరాజు, కమిటీ సభ్యులు చంద్యానాయక్, గోపాల్, శ్రీనివాస్, వేదప్రకాశ్, శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

పాలమూరు ఏప్రిల్ 4 : జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ నగర్ అభయ ఆంజనేయస్వామి విగ్రహ, ఆదిత్యాది నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

బాలానగర్, ఏప్రిల్ 4 : స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్‌కుమార్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిలతో మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం, పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థులకు సంబంధించిన ఏకరూప దుస్తుల కుట్టుపనికి సంబంధించిన వివరాలను పరిశీలించారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహావిష్కరణ

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 4 : మండలంలోని ఆలూర్ జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 1991-92లో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 33 ఏండ్ల తర్వాత పాఠశాలకొచ్చి తీపి గుర్తులను వివరించారు. అనంతరం పూర్వ విద్యార్థుల సౌజన్యంతో పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

వైభవంగా గో కల్యాణం